ఎడిటర్ : గడ్డం నాగరాజు గౌడ్

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

హైదరాబాద్ సంపుటి :2, సంచిక:322 బుధవారం 10 జూన్,2025 పేజీలు :6 వెల రూ :5



## హైకోర్టులో హరీష్ రావుకు

# ఊరట

**ఎన్నికల పిటిషన్‌ను కొట్టేసిన కోర్టు**

**ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి కక్ష సాధింపు**

**రాజకీయాలు మానుకోవాలి**

**హైదరాబాద్,జూన్10,తరంగాలు.**:తెలంగాణ హైకోర్టులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఊరట లభించింది. ఆయనపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడవిట్‌లో హరీశ్‌రావు సరైన వివరాలు ఇవ్వలేదని గతంలో చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు, కాంగ్రెస్ నుంచి హరికృష్ణ, బీఎస్పీ నుంచి చక్రధర్ గౌడ్ పోటీ చేశారు.

2

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు

# కేసీఆర్



**మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు**

**చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు**

**భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్**

**గజ్వేల్,జూన్10,తరంగాలు:** కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో

2

## ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానికులకే ఉద్యోగాలు

**ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు**

**గ్రామసభల అనుమతితోనే అటవీ అధికారుల చర్యలు ఉండాలి**

**ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలతో సమీక్షలో మంత్రి సీతక్క**



**హైదరాబాద్,జూన్10,తరంగాలు**: ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కెలాగా జిఓ నెం.3ను పునరుద్ధరించాలన్న ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి సీతక్క తెలిపారు. వెనకబడ్డ ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు- ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. మంగళవారం మంత్రి సీతక్క అధ్యక్షతన మాసబ్ ట్యాంక్

2

## ఢిల్లీలోనే మకాం వేసిన

# సిఎం రేవంత్

**మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు**

**కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ**

**కెసి వేణుగోపాల్, ఖర్గేలతో సిఎం మంతనాలు**

**పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్**




5

## పాక్ ఉగ్రవాద చర్యలను

# ఏమాత్రం సహించం

**ఇలాగే కొనసాగితే పాక్‌లో చొచ్చుకు వెళ్లి దాడి చేస్తాం**

**విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు హెచ్చరికలు**



**బ్రసెల్స్,జూన్10,తరంగాలు:** ఉగ్రదాడులతో రెచ్చగొడితే పాక్‌స్థాన్ లోపలకు చొచ్చుకెళ్లి మరీ భారత్ దాడులు చేస్తుందని విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ దాయాది దేశాన్ని మరోమారు హెచ్చరించారు. పహల్గాం వంటి పాశవిక ఉగ్రదాడులకు టెర్రరిస్టు సంస్థలు, వారి నేతలు పాల్పడితే దెబ్బకు దెబ్బ తీస్తామని స్పష్టం చేశారు. బహిరంగంగా పాక్ ఉగ్రవాదులకు శిక్షణను ఇస్తూ వారిని భారత్‌పైకి ఉసిగొల్పుతున్నారని, దీనిని ఇకముందు

2

## విద్యార్థులు,ప్రజలపై ఆర్థిక భారం

- బస్ పాస్ ధరల పెంపుపై నిరసన
- బస్ భవన్ ముట్టడికి కవిత యత్నం
- రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్
- బస్ భవన్ ఎదుట బిఆర్ఎస్వి మెరుపు ధర్నా
- పెంచిన బస్సు చార్జీలను వెంటనే రద్దు చేయాలి
- తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోంది
- తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్,జూన్10,తరంగాలు:** తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి మంగళవారం బస్ భవన్‌ను ముట్టడించేందుకు

2

**జంట నగరాల్లోని మొత్తం 28**

**ఆలయాల్లో ఆషాఢ బోనాల జాతర**

**బడ్జెట్‌కు లోటు లేదు**

**ప్రభుత్వం నుంచి ఇప్పటికే**

**రూ.20 కోట్ల మంజూరు చేశాం**

**ఆషాఢ బోనాలకు దగ్గర**

**పడుతున్న సమయం**

**ముందస్తు ఏర్పట్లో అధికార గణం**

**మంత్రి కొండా సురేఖ**



# ఆషాఢ బోనాల జాతర ఘనంగా జరపాలి

,**హైదరాబాద్,జూన్10,తరంగాలు.**:ఆషాడమాస బోనాలపై అధికారులతో మంత్రి కొండా సురేఖ హైదరాబాద్‌లోని సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. బోనాలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎక్కడా చిన్న పొరపాట్లు కూడా లేకుండా అద్భుతంగా నిర్వహించాలని సూచించారు. మొత్తం 28 ఆయాల్లో ఆషాఢ బోనాల జాతర ఘనంగా జరపాలి.

మరికొన్ని రోజుల్లో ఆషాడ మాసం రానుంది. ఈ నేపధ్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలూ బోనాల జాతరను జరుపుకునేందుకు రెడీ అవుతున్నాయి. ఈ నెల 26వ తేదీ నుంచి ఆషాడ మాసం ప్రారంభం కానుంది. అయితే మొదటి రోజే గురువారం రావడంతో జూన్ 26వ తేదీ నుంచే బోనాల సంబురాలు ప్రారంభం కానున్నాయి. జూన్ 26న ఆషాడం మాసం ప్రారంభం కానుంది. ఆరోజు గురువారం కనుక తొలి బోనం గోల్కొండ లోని అమ్మవారికి సమర్పించడంతో బోనాల సంబురాలు ప్రారంభం అవుతాయి. ఆషాఢ మాస బోనాల ఏర్పాట్ల గురించి ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. అధికారులకు సూచనలు ఇస్తోంది. జంట నగరాల్లోని మొత్తం 28 ఆలయాల్లో ఆషాఢ బోనాల జాతర ఘనంగా

2

## హైకోర్టులో హరీష్ రావుకు ఊరట



మొదటిపేజీ తరువాయి అయితే ఈ ఎన్నికల్లో గెలిచిన హరీశ్‌రావు అఫిడవిట్‌లో పూర్తి సమాచారం వెల్లడించకుండా రహస్యంగా ఉంచారని చక్రధర్ గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు. తన కుమారుడి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై తాజాగా మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు.. దాన్ని కొట్టివేసింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిసారించాలని సూచించారు. అక్రమ కేసులకు భయపడేది లేదని.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ నయవంచనను ఎండగట్టి తీరుతామని హెచ్చరించారు.

# ఆషాఢ బోనాల జాతర ఘనంగా జరపాలి



మొదటిపేజీ తరువాయి జరపాలని చెప్పారు. భక్తులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రావొద్దని.. బోనాల పండగను జరపడం కోసం ఎక్కడ లోటు- లేకుండా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని.. ప్రభుత్వం నుంచి ఇప్పటికే రూ 20 కోట్ల మంజూరు చేశామని చెప్పారు. ఒకవేళ బోనాల ఏర్పాట్లకు ఈ డబ్బులు సరిపోలేదు ఇంకా కావాలంటే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్నీ తీసుకెళ్దామని.. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భక్తులకు ఇబ్బందులు ఎక్కడా రానివ్వకుండా ఏర్పాట్లు- చేయాలనీ అధికారులకు సూచించారు. ఆషాఢ మాస బోనాలు సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని.. గతంలో ఏర్పాట్లు- చేసే సమయంలో జరిగిన సమస్యలను దృష్టిలో పెట్టుకుని.. మళ్ళీ జరగకుండా ఈ ఏడాది ముందస్తుగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎ÷-లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకుని ముందుకు వెళ్ళాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. గోల్కొండ తర్వాత వరసగా బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు ఉంటాయి. ఈ బోనాల సందర్భంలో విధులను నిర్వహించే అధికారులు.. ఉద్యోగంలా భావించకుండా.. ఒక సేవ చేస్తున్నామని భావించాలని చెప్పారు. ఎందుకంటే సాంస్కృతిక కార్యక్రమాలు దైవ చింతనతో జరగాలని అన్నారు. అదే విధంగా బోనాల జాతరలో విధులను నిర్వహించే పోలీస్ సిబ్బంది.. లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఇబ్బందులు లేకుండా అన్ని రకాల శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

## విద్యార్థులు,ప్రజలపై ఆర్థిక భారం



మొదటిపేజీ తరువాయి కవిత ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా కవిత ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు కవితను తరలించడంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌తోపాటు- మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. మరోవైపు పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బస్ భవన్ ఎదుట మెరుపు ధర్నా చేపట్టారు. ధర్నాకు దిగిన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్‌తో పాటు- బీఆర్ఎస్వీ శ్రేణులను, విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు పాస్ ఛార్జీలు పెంచడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుంది. ఒక్కో విద్యార్థిపై రూ. 250 నుంచి రూ. 350 వరకు భారం పడుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులపై ఈ విధమైన భారం ఏదీ విధించలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఒకవైపు బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. మరోవైపు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు 20 శాతం మేర ఛార్జీలను పెంచడంతో హైదరాబాద్ నగర వాసులపై అధిక భారం పడనుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ బస్ పాస్ ఛార్జీల పెంపుపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పందించారు. బస్ పాస్ ఛార్జీలు పెంచి చాలా కాలమైందని.. ఈ నేపథ్యంలో వాటిని పెంచాల్సి వచ్చిందంటూ వివరణ ఇచ్చారు. బస్ ఛార్జీల పెంపు నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందంటూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు

## పాక్ ఉగ్రవాద చర్యలను ఏమాత్రం సహించం





మొదటిపేజీ తరువాయి సహించేది లేదన్నారు. పహల్గాం ఉగ్రదాడికి జవాబుగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన నెల రోజుల అనంతరం యూరప్‌లో జైశంకర్ పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా బెల్జియం, లక్సంబర్గ్‌లో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎంతో మంది అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులకు బహిరంగంగానే పాకిస్థాన్ శిక్షణ ఇస్తూ, వారిని ఇండియాపైకి ఉసిగొలుపుతోందని కేంద్రమంత్రి దుయ్యపట్టారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. భారత్‌పై దాడులకు ఉగ్రవాదాన్ని ఒక సాధనంగా పాకిస్థాన్ మార్చుకుందని, ఇదే రెండు దేశాల మధ్య సమస్యలకు దారితీస్తోందని చెప్పారు. పాక్‌తో గత నెలలో యుద్ధం చెలరేగడానికి దారి తీసిన పరిస్థితులు ఇప్పటికీ అలాగే ఉన్నాయా? అనే ప్రశ్నకు జైశంకర్ బదులిచ్చారు. ఉగ్రవాదంతో ఉద్రిక్తతలు పెంచడానికే వాళ్లు కట్టుబడి ఉంటే ఆ పరిస్థితులు ఉన్నట్టేనని ఆయన సమాధానమిచ్చారు. యుద్ధం సందర్భంగా జరిగిన నష్టంపై కేంద్రమంత్రిని ప్రశ్నించగా.. సంబంధిత అధికారులు ఇందుకు సిద్ధంగా ఉన్నప్పుడు వెల్లడిస్తారని చెప్పారు. ఉగ్రవాదం అనేది ఏ రెండు దేశాలకో సంబంధించిన అంశంగా చూడరాదని, ప్రపంచ సమస్యగానే చూడాలని అన్నారు. ఈ సమావేశంలో బెల్జియం విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రెవోట్ సైతం పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానికులకే ఉద్యోగాలు

మొదటిపేజీ తరువాయి లోని సంక్షేమ భవన్ లో గిరిజన, ఆదివాసి ఎంఎల్ఎల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కానున్న డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్, ఎంఎల్ఎలు పాయం వెంకటేశ్వర్లు, వెడ్మ బొజ్జు పటేల్, కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, ఆదినారాయణ, -ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, జిసిసి ఛైర్మన్ కోట్నాక్ తిరుపతి, -ట్రైబల్ సెక్రటరీ శరత్, ఎస్‌టి గురుకుల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, జిసిసి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. రూ. 1,000 కోట్లతో రాజీవ్ యువ వికాశం, రూ. 12,600 కోట్లతో ఇందిర సౌరజల గిరి వికాసం, రూ.17,168 కోట్లతో ఎస్‌టి ఎస్‌డిఎఫ్ నిధులతో గిరిజనుల విద్య, ఆరోగ్యం, వసతి, ఉపాధి, మౌలిక వసతుల కల్పన వంటి ప్రజా ప్రయోజన పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు సమావేశం ధన్యవాదాలు తెలిపింది. ఏజెన్సీ పాంత్రాల్లో అటవీ శాఖ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను ఎంఎల్ఎలు మంత్రి దృష్టికి తెచ్చారు. గ్రామ సభల అనుమతులు లేకుండా, పెసా చట్టాలను ఉల్లంఘిస్తు అటవీ అధికారులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. తడోబా టైగర్ రిజర్వ్, కవ్వాల్ -టైగర్ రిజర్వు మధ్యలో ఉన్న ప్రాంతాన్ని కొమురం భీం కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటిస్తూ తెచ్చిన జిఓ నెం.49ను ఉపసంహరించుకోవాలని ఎంఎల్ఎలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గ్రామసభ అనుమతి లేకుండానే గ్రామంలో ప్రవేశించి ఫారెస్ట్ ఏరియా పేరుతొ భూములను స్వాదీనం చేసుకోవడాన్ని వారు తప్పుపట్టారు. గ్రామసభ అనుమతి లేకుండా గిరిజన గ్రామల్లో, పొలాల్లో అటవీశాఖ అధికారులు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వన్ని విజ్ఞప్తి చేస్తూ సమావేశం తీర్మానించింది. రాజీవ్ యువ వికాసం, ఇందిర సిరి జల వికాసం, అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల పై ప్రదానం గా చర్చ జరిగింది. డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ ను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఐటిడిఎల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు సాధించుకున్నామన్నారు. ఎస్‌టిలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రత్యేక కోటా కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇందిరా సౌర జల గిరి వికాసం ద్వారా గిరిజన రైతుల భూముల్లో సిరులు పండించబోతున్నామన్నారు. గిరిజన సంక్షేమ శాఖను ముఖ్యమంత్రి బలోపేతం చేసే దిశలో అడుగులు వేస్తున్నారన్నారని, రూ. 17,168 కోట్లు- కేటాయించారని తెలిపారు. పెసా నిబంధనలకు విరుద్ధంగా అటవీ శాఖ తెచ్చిన జిఓ 49 ని ఉపసంహరించుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్ఎలు కోరుతున్నారన్నారు. వారి అభిప్రాయాలను ముఖ్యమంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంట్టామని మంత్రి సీతక్క హామినిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖలో పెండింగ్ బిల్లులు ఉన్నాయని, వాటిని సిఎం, డిప్యూటీ- సిఎం దృష్టికి తీసుకెళ్లి విడుదల చేయిస్తామని తెలిపారు. మన సంస్కృతితోనే మన అస్థిత్వం కపాడబడుతుందని, అందుకే మన సంస్కృతిని, కళలను కపాడుకునేలా చర్యలు తీసుకుంమని చెప్పారు. గిరిజన విద్యా సంస్థల్లో జాతి గొప్పతనాన్ని చాటేలా మన అటలు, పాటల ద్వారా మన సంస్కృతిని చాటి చెప్పేల చర్యలు తీసుకుందాంమన్నారు. జననం నుంచి మరణం వరకు ఆదివాసుల జీవితాలను అక్షర బద్ధం చేసి భవిష్యత్తు తరాలకు అందిద్దామన్నారు. భద్రాచలం లో ఏర్పాటు- చేసిన -ట్రైబల్ మ్యూజియం తరహాలోనే ఇతర ఐటిడిఎల్లో మ్యూజియంలను, లైబ్రరీలను ఏర్పాటు- చేయాలన్నారు. ఏజెన్సీ ఏరియాలో ప్రత్యేక జాబ్ మేళాలను ఏర్పాటు- చేసి యువతకు ఉపాధి మార్గాలు కల్పిస్తామన్నారు. త్వరలో మహబూబాబాద్, ఆసిఫాబాద్లలో జాబ్ మేళాలు ఏర్పాచు చేస్తామని, గిరిజన సంక్షేమ శాఖలో అంతర్ భాగంగా ఉన్న సంస్కృతిక విభాగాన్ని బలోపేతం చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు. గతంలో ఐటిడిఏ పరిధిలో ఉన్న 26 శాఖలను తిరిగి ఐటిడిఏ గోడుగు కిందికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. అంబేద్కర్ ఓవర్సిస్ స్కాలర్ షిప్‌లో గిరిజన విద్య సంస్థల్లో చదువుకున్న విద్యార్థులకు 40 నుంచి 50 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. గిరిజన ఎంఎల్ఎల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్ణయాలను అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని సీతక్క హామినిచ్చారు. అంతకు ముందు మంత్రి సీతక్క సంక్షేమ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ కెఫటేరియాను ప్రారంభించి, -ట్రైబల్ దేవాలయాలను దర్శించు కున్నారు. గిరిజనులు, అటవీ ప్రాంత వాసులకే పరిమితమైన చిరు, తృణ ధాన్యాలు, కల్తీకి తావులేని సహజ సిద్ధమైన ఆటవీ ఉత్పత్తులతో తయారుచేసిన చిరుతిళ్లు, వంటకా లను రాష్ట్ర ప్రజలందరికి రుచి చూపేందుకు కెఫ్ ఏర్పాటు- చేసిందన్నారు. అటవీ ఉత్పత్తు లతో తయారుచేసిన చిరుతిళ్లు, ఇతర వంటకాలను ప్రజలందరికీ పరిచయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ వద్ద గల తెలుగు సంక్షేమ భవన్‌లో గిరిజన మ్యూజియం ముందు గిరిజన ఆహారశాల పేరుతో స్టాల్ ఏర్పాటు- చేశారు. 20 రకాల -ట్రైబల్ వంటకాలు ను అందుబాటు- లో ఉంచారు. మంత్రి సీతక్క గిరిజన వంటలను రుచి చూశారు. గిరిజన ఆడిటోరియంలో ప్రదర్శించిన ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీం పోరాటం, అమరత్వం ఇతివృతంగా రూపొందించిన కొమరం భీమ్ డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శనను గిరిజన ఆదివాసి ఎంఎల్ఏ లతో కలిసి సీతక్క వీక్షించారు.

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్




మొదటిపేజీ తరువాయి

భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు- సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు- చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

## దిశా సర్వసభ్య సమావేశం

భద్రాద్రి ప్రతినిధి/ జూన్10/తరంగాలు/ గురువారం 12వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఐ డి ఓ సి కార్యాలయం లో దిశా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. దిశా కమిటీ చైర్మన్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి కో చైర్మన్ మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ , జిల్లాకు చెందిన శాసనమండలి, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు మరియు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో చేపడుతున్న పనుల పై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

# అభివృద్ధి పథంలో "వర్ధన్నపేట"

**పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం**
**ప్రజా పాలనలో పరుగులు పెడుతున్న సంక్షేమం**
**నియోజకవర్గానికి అన్ని తానే నిరుపేద కుటుంబాలకు పెద్ద కొడుకుగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు**
**టిపిసిసి రాష్ట్ర గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**వరంగల్ ప్రతినిధి, జూన్ 10,తరంగాలు :** ప్రజా పాలన ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలతో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరుగులు పెట్టిస్తున్నారని టీపీసీసీ రాష్ట్రగీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ అన్నారు.గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం వర్ధన్నపేట నియోజకవర్గం పై సవతి తల్లి ప్రేమ చూపించిందని ఎక్కడా అభివృద్ధి అనేది జరగలేదని కేవలం ప్రగల్భాలు పలికేందుకే ఆ పార్టీ శ్రేణులు పనిచేశాయని దుయ్యబట్టారు.ప్రస్తుతం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సారథ్యంలో ప్రతి నిరుపేద అభివృద్ధి చెందాలనే సంకల్పంతో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తూ లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందిస్తున్నారని పేర్కొన్నారు.

నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇల్లు ఇంటిగ్రేటెడ్ స్కూల్ రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ సీఎం రిలీఫ్ ఫండ్ నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం చెరువుల మరమ్మత్తు పై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ మొట్టమొదటగా వర్ధన్నపేట నియోజకవర్గంలోనే ప్రారంభం కావడం స్వర్ణాక్షరాలతో లిఖించదగ్గ విషయమని ఈ ఘనత ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకే దక్కిందన్నారు.

వర్ధన్నపేట నియోజకవర్గానికి అన్ని తానే నిరుపేద కుటుంబాలకు పెద్ద కొడుకుగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల పక్షాన ఎల్లవేళల రుణపడి ఉంటామని వెంకట రమేష్ గౌడ్ తెలిపారు.

# సన్నబియ్యానికి సర్వర్ కష్టాలు....!!

**రేషన్ షాపుల ముందు జనం బారులు!..**
**పొద్దున్నే రేషన్ షాపుల ఎదుట క్యూ కడుతున్న జనాలు**
**ఒక్కో కార్డుకు పావుగంట పైనే టైమ్.. రోజుకు 50 మందికే**
**ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ**



**నల్లబెల్లి, జూన్ 10, తరంగాలు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ లో లోపాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.నల్లబెల్లి మండల కేంద్రంలో మూడు నెలల రేషన్ బియ్యం ఒకే సారి ఇవ్వడం వల్ల ఒక వ్యక్తికి దాదాపు అరగంట పైనే సమయం పడుతుంది. క్యూ లైన్ లో నిలబడలేక జనాలు తమ చెప్పులు, సంచులు క్యూలో పెట్టి ఎండలో రోజంతా పడిగాపులు కాస్తున్నారు. దీనికి తోడు బయోమెట్రిక్ మిషన్లలో సాంకేతిక సమస్యలు తలెత్తి సర్వర్లు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల బియ్యం పంపిణీ మరింత జాప్యం జరుగుతోందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదేమిటని రేషన్ డీలర్లను ప్రశ్నిస్తే దురుసుగా వారు ప్రవర్తిస్తున్నారని ప్రజలు వాపోయారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వెంటనే టెంట్, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటుతో పాటు సాంకేతిక ఇబ్బందులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ నెల ఒకటినుంచి రేషన్ షాపుల్లో లబ్ధిదారులకు మూడు నెలల రైస్ ఒకేసారి పంపిణీ చేస్తున్నారు. ఈ క్రమంలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని డీలర్లు వాపోతున్నారు. ఒక్కో లబ్ధిదారుడి నుంచి కనీసం ఆరుసార్లు బయోమెట్రిక్ తీసుకోవాల్సి రావడం ఇబ్బందిగా మారిందని అంటున్నారు. దీంతో ఒక్కొక్కరికి పావుగంట పైనే టైమ్ పడుతోందంటున్నారు.ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం అందుకు తగినట్లుగా ఏర్పాటు చేయకపోవడంతో నల్లబెల్లి మండల వ్యాప్తంగా తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులు రేషన్ దుకాణాల వద్ద అవస్థలు పడుతున్నారు. రేషన్ దుకాణాల పేరెత్తితో జనం విసిగిపోతున్నారు. సన్న బియ్యానికి గంటల తరబడి నిలబెడుతున్నారని మండిపడుతున్నారు. తెల్లవారగానే.. సంచులు పట్టుకుని బారులు తీరాల్సిన పరిస్థితి నెలకొంది. పనులు మానుకుని బియ్యం కోసం వేచి చూడాల్సిన పరిస్థితులు వచ్చాయని అసహనం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా రేషన్ దుకాణాల వద్ద బియ్యం తీసుకునేందుకు అరగంట వరకు పట్టేదని, ఇప్పుడు గంటల తరబడి లైన్‌లలో నిలబడాల్సి వస్తున్నదని ఆగ్రహంగా చెప్తున్నారు. ఒక్కో నెల బియ్యం కోసం రెండేసి సార్లు వేలిముద్ర వేయాల్సి వస్తున్నదని, మొత్తం మూడు నెలల బియ్యానికి ఆరుసార్లు వేలి ముద్ర పెట్టాల్సి వస్తున్నదని విసుగు చెందుతున్నారు. లైన్‌లో తమవంతు వచ్చాక తక్కువలో తక్కువ అరగంట సమయం తీసుకుంటున్నదని చెప్తున్నారు. సర్వర్ సరిగా పనిచేయక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## పొద్దటి నుంచే పడిగాపులు

ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేస్తుండడంతో ప్రతి ఒక్కరూ బియ్యం తీసుకుంటున్నారు. గతంలో దొడ్డు బియ్యం తీసుకోవడానికి ఇంట్రెస్ట్ చూపనివాళ్లు కూడా ప్రస్తుతం సన్నబియ్యం కోసం ఎగబడుతున్నారు. మరోవైపు ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో వ్యవసాయ పనులకు వెళ్లే రైతుకూలీలు త్వరగా బియ్యం తీసుకెళ్లడానికి పొద్దటి నుంచే రేషన్ షాపుల ముందు క్యూ కడుతున్నారు. కానీ ఒక్కో కార్డుకు బియ్యం పోయడానికి పావుగంట పైనే పడుతోందని డీలర్లు పేర్కొంటున్నారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు 50 కార్డులకు మించి బియ్యం పోయలేకపోతున్నామని చెప్తున్నారు.

# ప్రైవేటు బడి వద్దు.. ప్రభుత్వ బడే ముద్దు...

**జక్కేపల్లి ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి**



**పాలేరు ఆర్సీ 10 జూన్ (తరంగాలు):** కూసుమంచి ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడం కన్నా ,మన ఊరి ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య తోపాటు క్రమశిక్షణ కూడా ఉంటుందని, బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని, జక్కేపల్లి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి కోరారు.మంగళవారం మండలంలోని జక్కేపల్లి ఎస్సీ కాలనీ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాల ఔన్నత్యాన్ని వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని, మీ పిల్లవాడి పూర్తి బాధ్యత తీసుకొని చక్కనైన విద్యను అందిస్తామని ప్రతి పిల్లవాడి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివిస్తామని ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడటం జరిగినది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందిస్తామని ఆమె తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి

**కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండపర్తి హరిప్రసాద్**



**భూపాలపల్లి,జూన్ 10, తరంగాలు:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని యస్ ఎంకొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండపర్తి హరిప్రసాద్ అన్నారు. మంగళవారంప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొత్తపల్లి (యస్.యం) చేపట్టిన 5వ రోజు బడిబాట కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , గ్రామంలోని యువజన సంఘాలను స్థానిక ప్రజాప్రతినిధులను, మహిళా సంఘాలు,అంగన్వాడీ కార్యకర్తల సమన్వయంతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ , ప్రభుత్వ పాఠశాలలో చేపడుతున్న కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తూ బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండపర్తి హరిప్రసాద్ గారు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను వ్యక్తిగతంగా కలవడం జరుగుతుందని, బడి ఈడు పిల్లలందరినీ కొత్తపల్లి ఎస్ యం ప్రాథమిక పాఠశాలలో చేర్చడానికి తల్లిదండ్రులు సుముఖంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కామెడీ శ్రీధర్ రెడ్డి గారు మంత్రి లింగ మూర్తి గారు, గ్రామంలోని పెద్దలు ,యువకులు మహిళా సంఘాల సభ్యులు అంగన్వాడి కార్యకర్తలు స్థానిక ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

## పండగ వాతావరణంలో పాఠశాలలు
# పునః ప్రారంభం చేయాలి

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు**




**పరకాల ఆర్సి జూన్ 10 తరంగాలు:** జూన్ 12 న పాఠశాలల పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పంచాయతీ కార్యదర్శులు సమన్వయం చేసుకుని పాఠశాలను అందంగా తీర్చిదిద్ది పండుగ వాతావరణంలో పునః ప్రారంభం చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో ప్రదానోపాధ్యాయులు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి ,అంగన్వాడీ టీచర్ ఆశా ,పేరెంట్స్ కమిటీ సభ్యులు ,విఓ, లైన్ మెన్ లతో సమన్వయం చేసుకుని అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు .ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న బోజనానికి సంబంధించి బియ్యం ఇతర దినుసులు సరిగా ఉండేలా చూడాలని సూచించారు. అలాగే స్కూల్ యూనిఫాం నోట్ బుక్స్ పంపిణీ కొరకు సిద్ధంగా ఉంచుకోవాలని మరుగుదొడ్లు, నీటి సరఫరా ఎలక్ట్రిసిటీ మొత్తం సరిగా ఉండేలా చూడాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు నేడు సిబ్బందిని పంపించి పాఠశాల పరిసరాలను మొత్తం శుభ్రం చేయాలని ఆదేశించారు..

# మాతృ మరణాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్,ప్రతినిధి, జూన్ 10, ( తరంగాలు):** కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మాతృ మరణాల నివారణపై జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలు సంబంధిత సిబ్బందితో కలిసి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గర్భస్థ స్త్రీ శిశు మరణాలను తగ్గించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు, వైద్య చికిత్స నిమిత్తం వచ్చే వారికి క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలని సూచించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా సబ్ సెంటర్ల వారిగా వివరాలను గర్భిణీ స్త్రీల వివరాలు సేకరించాలని ప్రభుత్వ సూచనల ప్రకారం ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు, వారికి కావలసిన వైద్య సూచనలు సలహాలు అందిస్తూ హై రిస్క్ కేసులు ఉన్నట్లు అయితే సంబంధిత ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు రిఫర్ చేయాలన్నారు, వారు ఇచ్చే సూచనలు, మందులు వాడుతున్న విషయాన్ని సరి చూసుకోవాలన్నారు,మెటర్నల్ మరణాలు జరగకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉంటూ జిల్లాలో వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు, ఈ సమావేశంలో డాక్టర్ రవి రాథోడ్ డిఎం అండ్ హెచ్ ఓ, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ప్రమీల రావు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గూడూరు సూపర్డెంట్ డాక్టర్ వీరన్న హెచ్ ఓ డి ప్రొఫెసర్ గానకాలజిస్ట్ డాక్టర్ శ్రీవిద్య, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సారంగపాణి డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ శ్రవణ్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ సురేష్ డాక్టర్ మౌనిక డాక్టర్ జ్యోలిత డాక్టర్ విరాజిత డాక్టర్ ప్రవీణ్, ఓబిలిశెట్టి రామకృష్ణ, అనిల్, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్స్ సిస్టర్లు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రెవెన్యూ సదస్సు





**పాలేరు ఆర్సీ, 10 జూన్ (తరంగాలు)** మండలవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు ముమ్మరంగా కొనసాగుతున్నామని మండల తహసీల్దార్ రవికుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని నేలపట్ల గ్రామంలో నిర్వహించిన సదస్సులో ఆయన సిబ్బందితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా రెండు టీంలుగా ఏర్పడి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తహసీల్దార్, ఇతర ఆఫీస్ సిబ్బంది కొంతమందితో ఒక టీం, డిప్యూటీ తహసీల్దార్, సిబ్బందితో రెండవ టీంగా ఏర్పడి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేలపట్లలో టీం 1 నిర్వహించిన కార్యక్రమంలో గ్రామస్తులనుంచి 89 దరఖాస్తులు అందినట్లు తహసీల్దార్ తెలిపారు. మల్లాయిగూడె గ్రామంలో టీ 2 నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 179 మంది రైతులు తమ భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించినట్లు తెలిపారు. ఈ దరఖాస్తులన్నింటినీ సదస్సుల అనంతరం క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ రవికుమార్, నయబ్ తహసీల్దార్ కరుణశ్రీ, ఆర్ఐలు జ్యోతి, రాము, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, వీఆర్ఏలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# దరఖాస్తుల స్వీకరణ

**జఫర్గఢ్ ప్రతినిధి, జూన్ 10, (తరంగాలు):** మండలం లోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు పాఠశాలలో నేరుగా విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించ బడును. ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రవేశం కోరుకునే విద్యార్థులు పాఠశాలలో లభించు ఆఫ్ లైన్ ఫారం నింపి దరఖాస్తు చేసుకొనగలరు. రిజర్వేషన్ల ప్రకారం సీట్లను కేటాయించబడును. దరఖాస్తు కు చివరి తేదీ జూన్ 19. మిగిలిన వివరాలకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా చెన్నారావుపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మన్నెం వీరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**చెన్నారావుపేట జూన్ 10 (తరంగాలు)** చెన్నారావుపేట మండలం ఝల్లి గ్రామంలో చెన్నారావుపేట మండల ప్రెస్ క్లబ్, అధ్యక్షుడు సీనియర్ పాత్రికేయులు మన్నెం వీరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. చెన్నారావుపేట మండల పాత్రికేయులు మరియు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట పాత్రికేయులు కూస సుదర్శన్ పటేల్ ,చెలుకల పెల్లి రాజు, తొగరు బుచ్చిరెడ్డి ,కేశరాజు సాయి కుమార్, గూడెపు అమరేందర్, జాటోత్ అనిల్ నాయక్ , గుగులోత్ రవీందర్ నాయక్ ,అక్కలు చెడ భూక్య స్వామి నాయక్, భూక్య వీరన్న, భూక్య హృత్విక్ వర్షల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడి అమ్మ ఒడి లాంటిది



**(చెన్నారావుపేట జూన్ 10 (తరంగాలు)** **జూన్** 12 నుంచి నూతన విద్య సంవత్సరం ప్రారంభం కానుండగా మంగళవారం ఉప్పరపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమం గురించి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పరపల్లి గ్రామంలోని ప్రైమరీ పాఠశాల తెలుగు మీడియం (ఇంగ్లీష్ మీడియం) పాఠశాల ఆవశ్యకతను గ్రామంలోని పెద్దలు చర్చించడం జరిగింది. పిల్లల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ఉన్న తేడాను వివరించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాల పై ఉన్న అపోహలు గురించి చర్చించుకోవడం జరిగింది. దానికి ఉపాధ్యాయులు మాపై పిల్లల తల్లిదండ్రులుగా మీరు నమ్మకం ఉంచండి ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులను మండలంలోని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతామని హామీ ఇవ్వడం జరిగింది. తల్లిదండ్రులు కూడా ఉత్సాహం కనబరిచి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు అడ్మిషన్ చేపిస్తామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి సార్. రమేష్ సార్. ఓం ప్రకాష్ సార్. కొమురయ్య సార్. సంధ్య మేడం. వేద ప్రకాష్ సార్. మరియు గ్రామ పంచాయతీ సెక్రెటరీ కృష్ణంరాజు. మాజీ ఎంపీటీసీ చెరుకుపెల్లి విజేందర్ రెడ్డి. బల్లుగూరి నరేందర్ రెడ్డి. బొమ్మెర కొమ్మాలు. చిలపాక ప్రవీణ్. వట్టే మధుకర్ రెడ్డి. కుమార్. గ్రామ పెద్దలు గ్రామంలోని యువకులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. ప్రధానోపాధ్యయూలు , ఉపాధ్యయూలు మరియు పాఠశాల యాజమాన్య గ్రామం లోని ప్రతి ఇంటికి వెళ్లి పాఠశాలలో. తల్లితండ్రులకు తమ పిల్లలను చేర్చేందుకు ఉత్సహం కనబరిచారు అని ప్రధానోపాధ్యయూలు తెలిప్యారు

# ఆరోగ్య తెలంగాణ దిశగా ప్రజా ప్రభుత్వం

**పేద ప్రజలకు ఆరోగ్య అవసరాల రిత్య ఆరోగ్యశ్రీ 10లక్షల వరకు పెంచిన గొప్ప కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం..**
**గత ప్రభుత్వంలో లేని విధంగా ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి**
**సీఎంఆర్ఎఫ్ 32 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**వర్ధన్నపేట ప్రతినిధి, జూన్ 10,తరంగాలు:** పేద ప్రజలకు ఆరోగ్య విషయంలో సీఎం సహాయనిధి వరం లాంటిదని,ప్రజా ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ దిశగా కృషి చేస్తుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం వర్ధన్నపేట టౌన్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వర్ధన్నపేట టౌన్, వర్ధన్నపేట మండల పరిధిలోని 32 మంది లబ్ధిదారులకు 14లక్షల 28 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే నాగరాజు పంపిణీ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు ఆరోగ్య పరంగా అండగా నిలిచిందని,స్థానికంగా ప్రతి నెల సీఎం సహాయనిధి చెక్కుల లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.అనారోగ్యంతో చికిత్స పొంది మా కార్యాలయంలో ఇచ్చిన ప్రతి ఒక్కరికి పార్టీలను అతీతంగా అనారోగ్యానికి గురైన వారికి సహాయం అందిస్తున్నామని చెప్పారు.సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు ఎల్ ఓ సి ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందిస్తున్నామని అన్నారు.విద్యా,వైద్యం సమాపాలుగా అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 1453 చెక్కులు సుమారు 6 కోట్ల 30 లక్షల రూపాయలు మరియు సుమారు 203 మందికి (ఎల్ ఓ సి) ఎల్ఓసి 4 కోట్ల 20 లక్షల 30వేల రూపాయల





విలువ చెక్కులను పంపిణీ చేశామన్నారు.అదేవిధంగా మన ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజలందరినీ హక్కున చేర్చుకుంటూ ఏ రాష్ట్రంలో చేయని విధంగా రైతులకు రుణమాఫీ చేసి అలాగే మహిళలకు పెద్దపీట వేస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రులు గొప్ప సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేదకు ముందుకు వెళుతున్న తరుణంలో ప్రతిపక్షాలు ఓరువలేక పార్టీని నాయకులను బురదజల్లే ప్రయత్నం చేస్తూ వాళ్ళ ఉనికిని కాపాడుకునేందుకు విమర్శలు చేస్తున్నారు. దయచేసి ప్రజలెవరు వీళ్ళ మాటలు నమ్మి మోసపోవద్దని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు కోరారు.వర్ధన్నపేట నియోజకవర్గాన్ని గతంలో కంటే మెరుగైన అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు నామీద చేసే దుష్ప్రచారాలు నాయకులు, కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా దగ్గరికి నేరుగా రాకున్నా నేను మీకు ఇబ్బందులు కలగొద్దని ఒక ఉద్దేశంతో డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 నెంబర్ పెట్టాను మీరు ఫోన్ కాల్ చేసి మీ సమస్య తెలియజేస్తే త్వరితన సమస్య పూర్తి చేసే విధంగా కృషి చేస్తారన్నారు. దయచేసి ప్రతి ఒక్కరు ఈ సేవలను సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీ రెడ్డి,జిల్లా ఎస్.సి సెల్ అధ్యక్షుడు తుల్లా రవి, యూత్ అధ్యక్షుడు భానుప్రసాద్, మురుపట్ల సాయికుమార్, శ్రీపాద సతీష్, బిర్రు రాజు, మల్లెపాక సమ్మయ్య, గుంటి కుమారస్వామి, పాక సుజాత,కర్ర మాలతీ రెడ్డి,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా తృతీయ మహాసభను జయప్రదం చేయండి

**టిడబ్ల్యూజేఎప్ జిల్లా అద్యక్షుడు తడగోని రాజు**



**పరకాల ఆర్సి,జూన్ 10, తరంగాలు:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫోరం హనుమకొండ జిల్లా తృతీయ మహాసభలు ఈనెల 13 తేదీన హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరుగనున్నాయని జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని టిడబ్ల్యూజేఎప్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తడగోని రాజు పిలుపునిచ్చారు. మంగళవారం అమరాదామంలో మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గూడెల్లి నాగేంద్ర అద్యక్షతన జరిగిన సమావేశంలో రాజు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో గత బిఆర్ఎస్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా అక్రిడేషన్ కార్డులు ఇవ్వడం లేదన్నారు. అదికారంలోకి వచ్చే ముందు జర్నలిస్టులకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడా ఊసే ఎత్తడం లేదంటు విమర్శించారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాలు నిత్యకృత్యంగా మారాయని అక్రమ కేసుల్లో ఇరికించి ఇబ్బందులకు గురి చేస్తున్న ఘటనలు సైతం నెల కొంటున్నాయంటు ఆవేదన వ్యక్తం చేశారు. ఈలాంటి ఘటనలు మళ్ళీ మళ్ళీ పునారావృతం కాకుండా సమర్ధవంతంగా తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకు జర్నలిస్టు సమాజం ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫోరం జిల్లా మహాసభలకు ప్రతి జర్నలిస్టు హాజరై విజయవంతం చేయాలని రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజెఎఫ్ జిల్లా నాయకులు అంతడుపుల శ్రీనివాస్,దామెర రాజేందర్, కోగిల చంద్రమౌళి, ఏకు రవికుమార్, నాగెల్లి సంతోష్,సిలువేరు రాజు, దేవు నాగరాజు, చుక్క సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట-అంగన్వాడి బాట



**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం,జూన్ 10, (తరంగాలు)** మహమూద్ పట్నం అంగన్వాడీ సెంటర్ లో "అమ్మ మాట – అంగన్వాడీ బాట" కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా 3 సం పిల్లల ను అంగన్వాడీ సెంటర్ కు పంపండి అని తల్లులకు చెప్పడం జరిగింది. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య నేర్పడంతో పిల్లల మెదడు 80 శాతం వరకు పెరుగుతుందనీ, పిల్లలకు పోషకాహారం అందించడం కూడా జరుగుతుంది కాబట్టి మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ సెంటర్స్ కు పంపించాలని తల్లులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ దుర్గా, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎన్ రాజేందర్,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ,అంగన్వాడీ టీచర్ రమా, ఫీల్డ్ అసిస్టెంట్ రామా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు

# ఢిల్లీలోనే మకాం వేసిన సీఎం రేవంత్



**హైదరాబాద్,జూన్10,తరంగాలు** తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు– తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుధీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు– తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ–సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు– తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు–సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు– జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు–.. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు– కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు– సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు– కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్‌కు పిలుపు రావడంతో అనుమానలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సబ్ యూనిట్ ఆఫీస్ లో సమీక్ష సమావేశం**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్**



**మహబూబాబాద్,ప్రతినిధి, జూన్ 10, (తరంగాలు)** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజారోగ్య పరిరక్షణకు సంబంధించి జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్, సబ్ యూనిట్ ఆఫీసర్లతో,ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్లు, టైఫాయిడ్ మొదలైన వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి మండలంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అవగాహన కార్యక్రమాలునిర్వహించాలని, నిల్వ నీటి నిల్వలు లేకుండా చూడాలని, బ్లీచింగ్ పౌడర్, గ్యాంబూషియా చేపల వాడకంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు.అలాగే, తాగునీటి మైనార్టి పరీక్షలు, ఫీవర్ సర్వేలు, హెల్త్ క్యాంపులునిర్వహించాలన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో ఔషధాలు, పరీక్షలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రులు కూడా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని చెప్పారు.ఇంతే కాక, ఆయా మండల వైద్యాధికారులు ప్రతి వారానికి నివేదికలు పంపించాలని, అత్యవసర పరిస్థితుల్లో తక్షణం స్పందించేలా రెస్పాన్స్ టీమ్స్ సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్లు, వడ్డ బోయిన శ్రీనివాస్, రామకృష్ణ, హెచ్ఈఓ కేలన్ స్వామి, రాపిడ్ రెస్పాండ్ స్టీమ్ హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం, కె వి రాజు హెల్త్ ఎడ్యుకేటర్, వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను వెంటనే ఇవ్వాలి



ఏఐపీకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ముంజంపల్లి వీరన్న

**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం,జూన్ 10, ( తరంగాలు)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీలకు 12000 ఇచ్చి ఆదుకుంటామని ఇచ్చిన హామీ అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ముంజంపల్లి వీరన్నకోరారు. సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూన్ 1 నుండి 15 వరకు తాహసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నా ఫికెటింగ్‌లి చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు కేసముద్రం మండల కేంద్రంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీ అమలులో భాగంగా వ్యవసాయ కూలీలకు 12000 ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు.. తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్టుగా వ్యవసాయ కూలీలను గుర్తించేందుకు అందుకు గ్రామసభలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని కోరారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 10 లక్షల కోట్లు కేటాయించి రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్ల పరిష్కారానికి మండల కేంద్రాలలోని తహసిల్దార్ కార్యాలయాల ముందు పికటింగులు ధర్నాలు నిర్వహిస్తున్నామని దీనికి వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం( ఏఐపీకేఎంఎస్) జిల్లా ఉపాధ్యక్షులు ఆవుల కట్టయ్య,జిల్లా నాయకులు పెరుమాండ్ల జానకి రాములు తోపాటు కొమురయ్య వెంకన్న రామచందర్ సుందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పదోన్నతులతోపాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**వరంగల్ పతినిధి ఉమ్మడి జిల్లా,జూన్ 10:తారంగాలు:** ప్రోలీస్ అధికారులకు పదోన్నతులతో పాటు బాధ్యతలు పెరుగుతాయని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. కాజీపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శివ కృష్ణ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సోమవారం సీపీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ భుజాలపై సీపీ చేతుల మీదుగా నక్షత్రాన్ని అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు

# పేదోడి సొంతింటి కల నెరవేరిన వేళ



**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, జూన్ 10, (తరంగాలు)** కేసముద్రం మండలం లోని కాట్రపల్లి గ్రామంలో సంబంధిత హౌసింగ్ ఏఈ అభినయ్ మరియు పంచాయతీ సెక్రటరీ చీకటి రమ్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు హక్కు పత్రాలు అందజేసి ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని ఎస్సీ కాలనీలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సందేపాక సంధ్య కు ఇందిరమ్మ ఇండ్ల హక్కు పత్రాన్ని అందుకున్నారు. గృహ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం తో ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఈ రాష్ట్రంలోని నీరు పేద ప్రజలకు కనీసం ఉండటానికి ఇల్లు లేక సొంత ఇంటి కల నెరవేర్చక పోవడం వలన ఎన్నో ఇబ్బందులు పడుతుండగా ఈ రాష్ట్ర ప్రజల స్థితిగతులు చూసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణము ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చిందని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్వాయి వెంకట్ రెడ్డి,సిరికొండ మల్లయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పుట్ట ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చాగంటి యాదగిరి,జల్లే యాకాంబరం,ఎస్సీ కాలనీ పెద్దమనిషి జల్లే జాన్సన్ కాలేపాక సహదేవ,సునీల్,గ్రామపంచాయతీ సిబ్బంది, బాదావత్ బాల్య, గుండెపాక మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**కేసముద్రం స్టేషన్ హై స్కూల్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం**



**మహబూబాబాద్ ప్రతినిధి,జూన్ 10, (తరంగాలు):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట లో భాగంగా మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ ఉపాధ్యాయ బృందం కేసముద్రం మున్సిపాలిటీలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ బడిలో నిర్వహించే వివిధ కార్యక్రమాలను కరపత్రాలు వాల్పోస్టర్లు మరియు ఆటోలో పాటల ద్వారా కార్యక్రమాలను వివరించడం జరిగింది.ఇందులో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం బడిబాట సంబంధించిన పాటలు పాడి ప్రధాన కూడళ్ళలో బడిబాట కార్యక్రమం పై అవగాహన కలిగించడం జరిగింది.ప్రభుత్వ బడిలో అందించే సౌకర్యాలు కంప్యూటర్ విద్య,డిజిటల్ బోధన టిఎల్ఎం ఎన్.ఎం.ఎం.ఎస్ ఉపకార వేతనము, ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ ,సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం,అల్పాహారం, రాగిజావ, ఉచిత బుక్స్ ,నోట్ పుస్తకాలు వంటి విషయాలను వివరించడం జరిగింది.అలాగే కేసముద్రం పాఠశాల మండలంలోని పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన ఏకైక పాఠశాల కావున ఈ పథకం కింద ప్రతి సంవత్సరము ఒక ఫీల్డ్ విజిట్ ఒకటి విజ్ఞాన విహారయాత్ర ట్విన్నింగ్ స్కూల్ మరియు ఇతర చాలా సౌకర్యాలు అందిస్తున్నట్టు వివరించడం జరిగింది. ఈ సంవత్సరం కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాల అత్యుత్తమ మార్కులు సాధించి మంచి ఫలితాలు పొందడం జరిగింది కావున ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అనుభవజ్ఞుల ఉపాధ్యాయులచే బోధిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్ ,మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి, రాజు, మరియు ఉపాధ్యాయులు శ్రీనివాస్, కుమారస్వామి ,నరసింహారెడ్డి, కృష్ణవేణి మధు, మదన్మోహన్, శ్రీనివాసులు, ముదిగిరి సదయ్య ,సురేష్, విజయ్ చందర్ ,లక్ష్మి కుమారి, భద్ర సింగ్, శ్రీవిద్య ,నాగయ్య, రాజేందర్ ,జ్యోతి, సత్యనారాయణ, అలాగే తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరం ముగింపు

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ,యూనిసెఫ్ సంస్థ ప్రతినిధి జలైలామా,వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద







**చెన్నారావుపేట జూన్ 10 (తరంగాలు)** చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం డీఆర్డీఏ వారి ఆధ్వర్యంలో కౌమార దశ బాలికలకు వివిధ అంశాలపై నిర్వహించిన శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి యూనిసెఫ్ సంస్థ ప్రతినిధి జలైలామా, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వరంగల్ జిల్లాని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి కౌమార దశ బాలికలకు వేసవి కాలంలో వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వడం వారి వ్యక్తిత వికాసానికిఎంతోదోహదపడుతుందన్నారు. యూనిసెఫ్ సంస్థ ప్రతినిధిజలైలామా, వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్యశారద అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,డీఆర్డీఓ కౌసల్య దేవి ,మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కేసముద్రంలో జర్నలిస్టుల అక్రమ అరెస్ట్

అక్రమ అరెస్టు లను ఖండించిన జర్నలిస్టు సంఘాలు
అంబేద్కర్ సెంటర్లో వివిధ సంఘాలు పార్టీల నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన సెగ



**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం,జూన్ 10,(తరంగాలు)** సాక్షి సీనియర్ కొమ్మినేని శ్రీనివాస్ రావు అక్రమ అరెస్టు, ఏపీలో సాక్షి కార్యాలయాలపై దాడులను నిరసిస్తూ మంగళ వారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సెంటర్లో టి యు డబ్ల్యూ (ఐ జేయూ), వివిధ పార్టీల, సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐజేయూ రాష్ట్ర నాయకులు బండి సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి . వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమే అని వాక్ స్వాతంత్యాని కాలరాయడం దుర్మార్గపు చర్యని, ఏపీలో సాక్షి కార్యాలయాలపై దాడి చేయడం, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. ఈ కార్యక్రమంలో దూది కట్ల రామాచారి సుందర్ వెంకన్న,బొబ్బల యాకుబ్ రెడ్డి , శ్రీనివాస్, ధర్మచారి ,వెంకటేష్,వివిధ సంఘాల నాయకులు జర్నలిస్టులు పాల్గొన్నారు

## పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న ఇన్స్పెక్టర్

# శివకృష్ణకి సన్మానం




**వరంగల్ పతినిధి ఉమ్మడి జిల్లా,జూన్ 10:తారంగాలు:** కాజిపేట్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గా పనిచేసి శుక్రవారం ఉన్నతదికారుల ఉత్తర్వుల మేరకు ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన శివకృష్ణ ని వరంగల్ కమిషనరేట్ .ఉన్నతదికారులు ఘనంగా సన్మానించారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా సుధీర్గ కాలం .ఎస్ఐ గా పని చేసినటువంటి ఎస్సై శివకృష్ణ సేవలు స్లాగనీయమని ఈ సందర్భంగా కొనియాడారు క్రమశిక్షణ పట్టుదలతో పనిచేసిన వారిని ప్రజలు గుర్తిస్తారని, అవిధంగా శివకృష్ణ ఎస్ఐ పనిచేసి నీరూపించారనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.కాజీపేట టౌన్ సీఐ వే. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సై శివకృష్ణ సుదీర్ఘకాలం పనిచేసి మచ్చలేని అధికారిగా పేరు తెచ్చుకున్నారు సిబ్బంది తోటి ఎంతో కలుపుగోలుగా ఉంటూ ప్రజల్లో కలిసిపోయి పని చేశారని శివకృష్ణ ఎక్కడ పని చేసిన మంచి పేరు సంపాదించాలని, ఇన్స్పెక్టర్ గా మంచి పేరు ప్రతిష్ఠాలు గడించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నవీన్ ఎస్ఐ ఏ ఎస్సై శ్రీధర్ మరియు సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## పాలేరు మిషన్ భగీరథ ఇన్ టెక్ వెల్ ను పరిశీలించిన

# సెంట్రల్ టీమ్ బృందం





నీటి శుద్ధి వివరాలను తెలియజేసిన అధికారులు

**పాలేరు ఆర్సీ, 10జూన్ (తరంగాలు):** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, పాలేరు, జీళ్ళచెరువు గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ ఇంటికి వెల్, పంపు హౌస్ లను కేంద్ర బృందం మంగళవారం పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలజీవన్ పథకంలో భాగంగా కేంద్రం బృందం ఫైనాన్షియల్ అడ్వైజర్, మినిస్టర్ ఆఫ్ హౌసింగ్ జాయింట్ సెక్రెటరీ సంజిత్ ఆధ్వర్యంలో కొంతమంది కేంద్ర బృందం మూడురోజుల పాటు ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా మొదటి రోజు మంగళవారం మిషన్ భగీరథ పథకాన్ని పరిశీలించేందుకు కూసుమంచి మండలంలో పర్యటించారు. కాగా మొదటిగా పాలేరు గ్రామంలోని మిషన్ భగీరథ ఇంటెక్ వెల్ ను పరిశీలించారు. పాలేరు జలాశయంను, అక్కడ నుంచి సప్లై అవుతున్న నీటి లభ్యత వివరాలను ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ ని అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఇన్ టెక్ వెల్ వివరాలను కేంద్ర బృందానికి వివరించారు. అనంతరం జీళ్ళచెరువు గ్రామంలో ఉన్న పంప్ హౌస్ లను కేంద్ర బృందం పరిశీలించారు. పంప్ హైస్ లో నీటి శుద్ధి, వాటర్ సప్లై, ప్రజలకు అందే తాగునీటి వివరాలను కేంద్ర బృందానికి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ అధికారి సన్యాసయ్య, మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఐదేళ్ల లోపు పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాల్లో నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి






**నల్గొండ ఆర్సి,జూన్ 10,తరంగాలు** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పౌష్టికాహార పంపిణీ, పాఠశాల పూర్వ విద్య కార్యక్రమాల ద్వారా లబ్ది పొందేందుకు 5 సంవత్సరాలలోపు పిల్లలందరినీ దగ్గర్లోని అంగన్వాడి కేంద్రాలలో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 10 నుండి 17 వరకు నిర్వహిస్తున్న "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని గొల్లగూడ 3 వ అంగన్వాడి కేంద్రం పరిధిలో చిన్న పిల్లలతో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.... గర్భిణీస్త్రీలు, బాలింతలు, 6 నెలల నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు దగ్గర్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు కావాలని, ప్రభుత్వం వీరికోసం ప్రతిష్టాత్మకమైన పథకాలను అమలు చేస్తున్నదని,ప్రత్యేకించి చిన్న పిల్లలు, బాలింతలకు పౌష్టికాహార పంపిణీ, చిన్నపిల్లలకు పాఠశాల పూర్వ విద్యలో భాగంగా నేర్చుకోవాల్సిన అంశాలు తరగతి గదిలో నేరుగా విద్యనందించే విధానం కాకుండా, తొలిమెట్టు ఎలా ఉండాలన్న దానిపై ఏం బోధించాలనే దానిపై అంగన్వాడీ కేంద్రాల ద్వారా నేర్పించడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కార్యక్రమాలను రూపొందిచాయని, వీటిని అంగన్వాడి స్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు .అందువల్ల తప్పనిసరిగా 5 సంవత్సరాలలోపు పిల్లలను స్థానికంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేయాలని ఆమె పునరుద్ఘాటించారు.జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సిడిపివో హరిత,స్థానిక ప్రజా ప్రతినిధులు సుభాష్, తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు

## పాకాల ఎకో టూరిజం అభివృద్ధికి

# ప్రతిపాదనలు సిద్ధం చేయండి

డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్ తో కలిసి పాకాల సరస్సు, పరిసర ప్రాంతాలను పరిశీలించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద









**వరంగల్ ప్రతినిధి, జూన్ 10,తరంగాలు:** పాకాలను ఎకో టూరిజం గా మరింత అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అటవీ శాఖ అనూజ్ అగర్వాల్ తో కలిసి క్షేత్రస్థాయిలో నర్సంపేట రేంజ్ లోని పాఖాలలో గ్రీన్ హెరిటేజ్ క్రింద అభివృద్ధి చేసిన బయోడైవర్సిటీ పార్కును, బట్టర్, ట్రిక్కింగ్, సైక్లింగ్, పగోడాలను పరిశీలించిన అనంతరం కలెక్టర్ పాకాల సరస్సులో బోటింగ్ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటకులకు ఆకర్షించే విధంగా పాకాల సరస్సు పరిసర ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయుటకు పటిష్టమైన ప్రణాళికలు రచించాలని డీఎఫ్ఓకు సూచించారు. అందులో భాగంగా బయోడైవర్శిటీ పార్క్ ను మరింత అభివృద్ధి పరచడం, పర్యావరణ పర్యాటక అభివృద్ధి చేయాలని, సఫారీ ట్రాక్ ఏర్పాటు, మూలికల తోట పునరుద్ధరణ, సందర్శకులకు రాత్రి బస సౌకర్యాల అభివృద్ధి, చెరకు ప్యాచ్ అభివృద్ధి, పర్యావరణ పర్యాటక సంబంధిత కార్యకలాపాలకు సంబంధించిన పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ రవి కిరణ్, డిప్యూటీ ఎఫ్ఆర్ఓ, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.